18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,7 జనవరి 2025



# ఉపాధి పనులు సకాలంలో పూర్తి చేయాలి




**- ఐటిడిఏ పీఓ సింహాచలం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతంలో చేపట్టిన ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం కోరారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీ ఎస్టీ ఉపాధి హామీ పథకం ఉద్యోగుల 2025 నూతన సంవత్సర డైరీని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో ఉపాధి హామీ పథకం పనులు మంజూరైనవి ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసి, ఆయా గ్రామాలకు ఉపయోగంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ఏడు మండలాల పరిధిలోని గ్రామాలలో ఉపాది హామీ పథకం జాబ్ కార్డు లేనివారికి దరఖాస్తు చేసుకున్న వెంటనే జాబ్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీలో మంజూరైన ఉపాధి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతీ కుటుంబానికి జాబ్ కార్డు ఉన్నవారికి ఉపాధి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీడి జి.శ్రీనివాసరావు, పిఎఓ యల్.రాంబాబు, ఉపాధి హామీ పథకం ఎపిఓలు సురేష్ కుమార్, సత్యనారాయణ, సాయిబాబా, సిబ్బంది పాల్గొన్నారు.

# టిక్కెట్ తీసుకున్నా...వంద చెల్లించాల్సిందే

- కేశఖండనశాలలో డబ్బుల డిమాండ్‌పై భక్తులు ఆవేదన
- సిసి కెమెరాలున్నా... పట్టించుకోని దేవస్థానం అధికారులు..
- భక్తుల విన్నపాలు, ఫిర్యాదులు బుట్టదాఖలు



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** దేవునిపై భక్తితో దేవాలయాలకు వస్తున్న భక్తులకు...కొన్నిదేవాలయాలలో సిబ్బంది తీరుఆవేదన మిగులుస్తోంది. డిమాండ్ చేసి మరీడబ్బులు వసూలు చేస్తున్న కొందరి వ్యవహారశైలితో భక్తులు ఖంగుతింటున్నారు.దేవునిపై భక్తితో దేవాలయానికి వస్తే ఇదేం తీరంటూ మండిపడుతున్నారు. దేవాలయాలకి రావాలంటే భక్తి కాదు, డబ్బులు ఉండాలన్న చందంగా కొన్ని దేవాలయాల వద్ద పరిస్థితులు నెలకొన్నాయంటూ విమర్శిస్తున్నారు.కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవీరవెంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధికి వచ్చి స్వామివారిపై ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారికి తలనీలాలు సమర్పించుకొనుటకు కేశఖండన శాలకు వెళ్లి దేవస్థానంకు తలనీలాలు సమర్పించుకొనుటకు 40 రూపాయలు చెల్లించి టికెట్ తీసురుని కేశఖండశాలకు వెళ్ళగా అక్కడ నాయిబ్రాహ్మణులు తలనీలాల అనంతరం వంద రూపాయలు ఇమ్మని డిమాండ్ చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో కేశఖండనశాలలో సీసీ కెమెరాలు ముందు ఇంత దారుణం జరుగుతున్నా దేవస్థానం అధికారులు పట్టించుకోకపోవడం పట్ల మండిపడుతున్నారు.

తలనీలాలు సమర్పించుకోవడానికి స్వామి సన్నిధికి వస్తే తలనీలాలతో పాటు మాజేబులు కూడా గుల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు, వినతులు చేస్తున్నా పట్టించుకోక పోతుండటం పల్ల మండిపడుతున్నారు.

## వాడ్రేవు సాయి ప్రసాద్‌ను పరామర్శించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** మాతృ వియోగం పొందిన మున్సిపల్ చీఫ్ విప్, 23వ వార్డు కౌన్సిలర్, న్యాయవాది, వాడ్రేవు సాయి ప్రసాద్‌ను, వారి సోదరుడు ఉపాధ్యాయ సంఘం నాయకుడు వాడ్రేవు శ్రీనివాస్‌లను సోమవారం రాష్ట్ర కార్మిక భీమా, వైద్య, బాయిలర్స్ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. మంత్రి వెంట కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, నాయకులు దంగేటి గౌరీ శంకర్, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, అల్లం శ్రీను, గడి గోవిందు, పదం మూర్తి, నాగేంద్ర తదితరులు ఉన్నారు.


## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

**- డయల్ యువర్ కమిషనర్,**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 25 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్య లను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికా రులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 40 సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూ లంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికా రులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోట కాకినాడ రోడ్డుకు మరమత్తు పనులు ప్రారంభం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట కాకినాడ కెనాల్ రోడ్ లో పెద్ద ఎత్తున గోతులు ఏర్పడిన విషయం విదితమే.కాగా సోమవారం నుండి రోడ్లు మరమ్మతులు పనులను చేపట్టడం జరిగింది.ఈ నేపథ్యంలో సామర్లకోట ముత్యాలమ్మ తల్లి ఆలయం సమీపన ఏడిబి రోడ్డు పై ఓవర్ బ్రిడ్జి మీద నుంచి ట్రాఫిక్ ను మళ్ళించారు.ఇటీవల కాకినాడ సామర్లకోట రోడ్‌లో గోతులుగా మారిన రోడ్ల వలన నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప కృషి మేరకు రోడ్లు మరమ్మత్తు పనులకోసం ప్రత్యేక నిధులను కేటాయించి సామర్లకోట కాకినాడ రోడ్డుకు మరమత్తు పనులను చేపట్టారు.సామర్లకోట నుండి కాకినాడ వెళ్లే వాహనాలు ఏడిబి రోడ్డు బ్రిడ్జి పై నుండి అచ్చంపేట జంక్షన్ మీదగా కాకినాడ వెళ్లేందుకు ట్రాఫిక్ పోలీసులు డైవర్షన్ చేపట్టారు.సుమారు 5రోజులు పాటు రోడ్డు మరమ్మతు పనులు జరగనున్నాయని పోలీసులు,ఆర్అండ్‌బి అధికారులు పేర్కొన్నారు. ట్రాఫిక్ డైవర్షన్ కారణంగా ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ కుండా సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగా రావు మరియు సిబ్బంది ఆయా ముఖ్య కూడలిలో ట్రాఫిక్ ను పర్యవేక్షిస్తున్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు



- అవినీతి పితామహులు జగన్, జగ్గిరెడ్డి
- పరదాల ప్రభుత్వం కాదు ప్రజల ప్రభుత్వం మాది
- మీరు వేల కోట్లు దోచుకున్న ఇసుకను కూటమి ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది
- జగ్గిరెడ్డి కళ్లకు అభివృద్ధి అంతా అవినీతిలా కనిపిస్తుంది
- జగన్, జగ్గిరెడ్డి అవినీతిని భరించలేకే కూటమికి, నాకు భారీ విజయాన్ని ఇచ్చారు
- ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మండిపడ్డారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పితామహులు రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, కొత్తపేటలో చిర్ల జగ్గిరెడ్డి అని విమర్శించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుంటే అవినీతి పితామహుడు జగ్గిరెడ్డి ఇసుకలో అవినీతి జరిగిందనడం సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నదులలో ఇసుకను అక్రమంగా తరలించి కోట్లు గడించడమే కాకుండా అనుమతులకు విరుద్ధంగా నదులలో చెరువులను తలపించేలా ఇసుక తవ్వకాలు చేసి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారని ఆరోపించారు. ప్రజలకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని ప్రభుత్వం కొత్త పాలసీ తీసుకు వచ్చిందని అందులో లోటుపాట్లు ఉంటే విమర్శనాత్మకంగా స్పందిస్తే సరిచేసుకుంటామని, అదుపుతప్పి మాట్లాడితే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వం హయాంలో జొన్నాడలో అవినీతి ఇసుక కొండల్లా ఇసుక గుట్టలు ఉంటే చంద్రబాబు నాయుడు సెల్ఫీ తీసుకున్నారని గుర్తుచేశారు. ప్రజలకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్న ర్యాంపుల వద్దకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గానీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా కలుసుకుంటామని, పరదాలు కట్టుకుని తిరిగే ప్రభుత్వం కాదని సత్యానందరావు చమత్కరించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇసుకను ఆదాయ వనరుగా మార్చి కోట్లు కొల్లగొట్టారని, నేడు ప్రజలకు ఇసుకను ఉచితంగా అందించడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కూటమి పార్టీలు కలసి కట్టుగా పనిచేసి అభివృద్ధికి, ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వెళ్తుంటే మా అన్నదమ్ములను చూసి పచ్చకామెర్ల వారికి లోకం అంతా పచ్చగా కనిపిస్తుందనే చందాన జగ్గిరెడ్డి అవినీతి కళ్లకు అవినీతిలా కనిపిస్తుందని సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో జగన్, కొత్తపేటలో జగ్గిరెడ్డి అవినీతి భరించలేక ప్రజలు రాష్ట్రంలో కూటమి పార్టీలకు, నియోజకవర్గంలో తనకు భారీ మెజారిటీ విజయాన్ని అందించారని సత్యానందరావు తెలిపారు. ఇకనైనా తప్పుడు ఆరోపణలు, ప్రచారాలు మాని చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని సత్యానందరావు జగ్గారెడ్డికి సూచించారు.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**- 20-01-2025 నుండి 02-02-2025 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు**
**- 1310 బృందాలతో 6,41,680 గృహాల సందర్శన**
**- జెసి చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం కింద లెప్రసీ వ్యాధికి గురైన వారిని గుర్తించడంలో ప్రచారం ద్వారా ప్రజల్లోకి వెళ్ళాలని, విస్తృత స్థాయిలో చైతన్యం తీసుకుని రావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయినింగ్ ప్రచార కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ , లెప్రసి వ్యాధి ఉన్నవారిని ముందస్తుగా గుర్తించడం, కమ్యూనిటీ లో వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు సమర్ధవంతంగా చేపట్టడం జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందు కోసం 20-01-2025 నుండి 02-02-202 వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సమన్వయ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందు కోసం క్షేత్ర స్థాయిలో 1310 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఒక ఆశా, ఒక పురుష వాలంటీర్ కలిగిన బృందాలతో 6,41,680 గృహాల సందర్శన చేయనున్నట్లు జెసి చిన్న రాముడు పేర్కొన్నారు. కమ్యూనిటీ లేప్రసి వ్యాప్తిని అరికట్టడానికి, వ్యాధి ఉన్నవారిని గుర్తించడం మరియు వాటిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లా లేప్రసి నివారణ అధికారి డా ఎన్ వసుంధర మాట్లాడుతూ, %×జుజ% కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి పిహెచ్‌సిలు మరియు సచివాలయం స్థాయిలో ఆరోగ్య కార్యకర్తలందరికీ శిక్షణసూక్ష్మ ప్రణాళిక తయారీ చెయ్యడం జరిగిందన్నారు. వైద్యాధికారి మరియు జిల్లా బృందాల పర్యవేక్షణలో జిల్లాలోని ప్రజలందరికీ కుష్టు వ్యాధి సంకేతాలు మరియు లక్షణాలను వివరించడం, విశ్లేషించడం మరియు సమీక్షించడం, బృందాలు, పర్యవేక్షణ చేసి అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం రెవిన్యూ, పంచాయతీ , మునిసిపల్ , సమాచార శాఖ ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో విస్తృత స్థాయిలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నట్లు వివరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ కలర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె వెంకటేశ్వరరావు, జిల్లా లేప్రసి నియంత్రణా అధికారి ఎన్ వసుంధర, సిపివో ఎల్ . అప్పలకొండ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఆర్ 2025 ప్రకారం జిల్లాలో 16,20,888 మంది ఓటర్లు

**- జిల్లాలో 64,441 గ్రాడ్యుయేట్ ఓటర్లు - ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ**
**- యువ ఓటర్ల నమోదులో రాజకీయ పార్టీల పాత్ర కీలకం - జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఎస్ ఎస్ ఆర్ 2025 అనుసరించి ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఐ –బీ కే. రామకృష్ణా , పి. రామకృష్ణా, బీజేపీ – ఎన్ శివ కుమార్, ఎమ్ ఎన్ బాబు సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు 2024 అక్టోబరు 29 ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చెయడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ 23 న సమీకృత ఓటరు జాబితా ప్రకటించినట్లు తెలిపారు. డిసెంబరు 24 న క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పూర్తి స్థాయిలో పరిష్కారం చేసినట్లు తెలిపారు. 2025 జనవరి ఒకటవ తేదీన తుది ఓటరు జాబితా సిద్ధం చేశామన్నారు. 2025 జనవరి 6 వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తుది జాబితాను విడుదల చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. పలు దశల్లో హేతుబద్ధత కలిగిన ఓటరు జాబితా రూపకల్పన విషయంలో రాజకీయ పార్టీల సూచనలు ఎంతో ఉపయోగపడడం జరిగిందన్నారు. యువ ఓటర్ల నమోదులో మరింతగా తోడ్పాటు అందించాలని కోరారు. 2024 ఎస్ ఎస్ ఆర్‌లో 1581 పోలింగ్ కేంద్రాలలో పురుషులు 791393 మంది, స్త్రీలు 829650 , థర్డ్ జెండర్ 94 లు వెరసి 16,21,137 మంది ఓటర్లు ఉండగా, ఎస్ ఎస్ ఆర్ 2025 తదుపరి ఓటర్లు పురుషులు 7,91,043 మంది, స్త్రీలు 8,29,750, థర్డ్ జెండర్ 95 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో 684 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన కొత్తగా 1396 మంది పురుషులు, 1794 మంది స్త్రీలు ఓటర్లుగా నమోదు కాగా, మరణాలు, చిరునామాలు మార్పు తదితర కారణాల వల్ల 1745 మంది పురుషుల, 1694 మంది మహిళా ఓటర్లు ఓటరు జాబితా నుంచి తొలగించినట్లు కలెక్టరు ప్రశాంతి వివరించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు కు చెంది తూర్పు గోదావరి జిల్లాలో 82 పోలింగ్ కేంద్రాల పరిధిలో 63,441 మంది ఓటర్లు ఉన్నారనీ కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు. 2024 నవంబర్ 23 న ప్రకటించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ నాటికి పురుషులు 30292 , స్త్రీలు 21318 , థర్డ్ జెండర్ 14 మంది ఓటర్లు ఉండగా, తుది జాబితా పబ్లికేషన్ నాటికి పురుషులు 36,714 , స్త్రీలు 26,725 , థర్డ్ జెండర్ రెండు ఓట్లు ఉన్నట్లు తెలిపారు. మొత్తంగా 6,422 మంది పురుష ఓటర్లు, 5407 మంది స్త్రీ ఓటర్లు గ్రాడ్యుయేట్ ఓటర్లు గా నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు సిపిఐ –బీ కే. రామకృష్ణా , పి. రామకృష్ణా, బీజేపీ – ఎన్ శివ కుమార్, ఎమ్ ఎన్ బాబు, ఎలక్షన్ సూపరింటెండెంట్ దేవి, డిప్యూటి తహసిల్దార్ శాస్త్రి, సీనియర్ అసిస్టెంట్ అప్పారావు లు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో పర్యాటకుడి మృతి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారేడుమిల్లి వద్ద పర్యాటక ప్రదేశాలు తిలకించి తిరిగి ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై ఒక వ్యక్తి ప్రమాద స్థలంలోనే మృతి చెందడం చూపరులను కలచివేసింది. రంపచోడవరం మండలం సీతపల్లి పునరావాస కాలనీ సమీపంలోని మలుపులో ప్రధాన రహదారిపై సోమవారం ఈ ప్రమాదం జరిగింది. బాపట్ల జిల్లా జొన్నలగడ్డ వారి పాలెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు పర్యాటక ప్రదేశాలు తిలకించేం దుకు ఆదివారం మారేడుమిల్లి వెళ్లి రాత్రికి అక్కడ బస చేసి సోమవారం మోటార్ బైక్ పై తిరుగు ప్రయాణంలో వెడుతుండగా సీతపల్లి వద్ద ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ భర్త రాజేష్ అక్కడికక్కడే మృతి చెందగా భార్య లక్ష్మి స్వల్పంగా గాయపడ్డారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక సీఐ రవికుమార్, ఎస్సై వెంకట్రావు సంఘ టనా స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మృతుని వివరాలు బంధువులకు తెలియజేశారు.

## బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ సమావేశం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరంలో బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఏలేశ్వరం శాఖ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఏలేశ్వరం సాయి శుభ రెసిడెన్సిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రత్తిపాడు దేవర్ష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ అంజి నాయక్, డాక్టర్ విజయ విచ్చేసారు. ఈ సందర్భంగా డాక్టర్.అంజినాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కిడ్నీ లో రాళ్ళు సమస్యలను వాటిని నివారణ మార్గాలను తెలిపారు. డాక్టర్ విజయ మాట్లాడుతూ స్త్రీలలో సంభవించే పిసిఓడి సమస్యలను వాటి నివారణ మార్గాలు గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వి.వి.కృష్ణారావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల చట్టబద్ధత గురించి ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రామలక్ష్మణరావు, సిరికి శ్రీను, ఆకువీటి శ్రీనివాస్ కుమార్, వై.మూర్తి, ఆర్ శ్యామ్ కుమార్, లక్ష్మణాచారి, ఏలేశ్వరం యూనిట్ అధ్యక్షులు బర్రె నరసింహమూర్తి , చిట్టిబాబు ,చందక దుర్గా శంకర్ ,ఎంఎల్ఎన్ జనార్దన్, పెబ్బిలి అప్పారావు, ఏ తమ్మా రావు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జె సతీష్, కే శ్రీను, ఎస్ నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టీవి 5 రిపోర్టర్ సుధాకర్‌ను పరామర్శించిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట టివి5 రిపోర్టర్ వడ్డి సుధాకర్ తండ్రి వడ్డీ అరుణ్ కుమార్ ఇటీవలే స్వర్గస్తులైనారు. ఈరోజు జగ్గంపేటలోని సుధాకర్ ఇంటిదగ్గర జరిగిన అరుణ్ కుమార్ గారి ఆదరణ కూడిక కార్యక్రమంలో పాల్గొని సుధాకర్‌ని వారి కుటుంబ సభ్యులు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు,రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్, కాయల మణికంఠ ఇతరుల పాల్గొన్నారు.

## సత్యదేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరంలో స్దానిక శ్రీ సత్యదేవ స్వచ్ఛంద సంస్ద స్థాపించి నేటికి 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం స్దానిక దర్శిపూడి నానాజీ మెడికల్ షాపు ఆవరణలో సంస్థ అధ్యక్షుడు రేపాక వీర్రాజు ఆధ్వర్యంలో 60 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డి.వి.జె.రమణమూర్తి, సంస్థ సెక్రటరీ ఇందుగపల్లి నూకరాజు, డాక్టర్ పదిలం బెన్నబాబు, బల్ల హరిబాబు, దాసరి వాసు, వారణాసి హర్ష, అరిగెల దొరబాబు, సోము సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్ద అధ్యక్షుడు రేపాక వీర్రాజు మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి తోడ్పతుతున్న సంస్ద సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంస్థను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన కోనసీమ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో క్విజ్ విభాగంలో మహర్షి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. మారిశెట్టి లేఖాశ్రీ నంబూరి శ్రీరామ్ వర్మ లు ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు సాధించారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మరియు డీఈవో షేక్ సలీం భాష చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా విజేతలను మండల పరిషత్ అధికారి వెంకట్ రామన్, విద్యాశాఖాధికారి వరప్రసాద్, స్కూల్ డైరెక్టర్ ఎన్.వి.రామరాజు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## గోదావరి ట్రోఫి పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి - ఆర్డీవో శ్రీకర్



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఈనెల 11 నుండి 13 వరకు నిర్వహించనున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కొత్తపేట ఆర్డిఓ శ్రీకర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి ముందుగా నిర్వహించనున్న ట్రోఫీ పోటీల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు అందరూ కలిసికట్టుగా ఉండి పనులు పూర్తిచేయాలని సూచించారు. పోటీలలో పాల్గొనేవారికి వసతుల ఏర్పాటు, అలాగే సందర్శనకు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ గోదావరి ట్రోఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆత్రేయపురం వద్ద పోటీలు నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట రామన్, ఇంచార్జ్ యూఓపిఆర్డి యు.చంద్రశేఖర్, దండు శివ, మత్స్యశాఖ అధికారి డేవిడ్, ఎస్సై ఎస్.రాము, ఆర్ అండ్ బి ఏఈ మణికుమార్, వీఆర్వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో షైన్ ఫౌండేషన్ సహకారంతో క్వాలిఫైడ్ నర్సు నియామకం

**– రాత్రి సమయంలో బాలికలకు వైద్య సేవలకు ఏర్పాటు**
**– అందుబాటులో అంబులెన్స్ సదుపాయంతోపాటు ప్రథమ చికిత్స, వీల్ ఛైర్, స్ట్రెచర్**
**– ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.క.వి.ఎస్.జి.మురళీకృష్ణ వెల్లడి**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యుసిఇకె)లోరాత్రిపూట 800 మంది బాలికలకు వైద్య సేవలు అందించేందుకు అపోలో షైన్ ఫౌండేషన్ సహకారంతో క్వాలిఫైడ్ నర్సును నియమించినట్లు ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం యుసిఇకె నాగావళి బాలికల వసతి గృహం నందు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవఅతిథులుగా రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, అపోలో హాస్పటల్స్ ప్రతినిధి జి.వి.రమణమూర్తి, హాస్టల్ ఆఫీసర్ బి.నరేష్‌లు విచ్చేశారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పనిదినాలలో ప్రతీరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు జెఎన్‌టియుకె డిస్పెన్సరీలో ఇప్పటివరకు ఇద్దరు వైద్యులతో పాటు సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండి వైద్య సేవలందించడం జరుగుతుందన్నారు. వసతి గృహాలలో ఉండే 800మంది బాలికల సౌకర్యార్థం శెలవు దినాలతోపాటు పండుగలలోను ప్రతీరోజు 24/7 క్వాలిఫైడ్ నర్సునుఅపోలో షైన్‌ఫౌండేషన్ సహకారంతో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. రాత్రి సమయంలో అత్యవసర చికిత్స అవసరమైతే అంబులెన్స్ సదుపాయంతోపాటు ప్రథమ చికిత్స, వీల్ ఛైర్,స్ట్రెచర్,మందులనుఅందుబాటులోఉంచడం జరుగుతుందన్నారు. జెఎన్‌టియుకె విద్యార్థులకు త్వరలో గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి దగ్గర ఏవిధంగా సంరక్షించుకుంటారో అదేవిధంగా తమ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా సంరక్షించాల్సిన బాధ్యత గురువులుగా మనపై ఉందన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉంటే చదువులో రాణించడంతో పాటు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రపంచానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించేలా విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించేందుకు అపోలో షైన్ ఫౌండేషన్ సహకారంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోను రాత్రి వేళ ఇటువంటి వైద్య సదుపాయం లేదని,జెఎన్‌టియుకెలోనే మొట్టమొదటిసారిగా విద్యార్థినుల సౌకర్యార్థం ఇటువంటి సదుపాయం కల్పిస్తున్నామన్నారు. అపోలో హాస్పటల్స్ ప్రతినిధి జి.వి.రమణమూర్తి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థినులకు రాత్రి పూట వైద్య సేవలతో పాటు టెలీమెడిసిన్ సేవలందిస్తామని, వీటితో పాటు మూడు నెలలకు ఒకసారి గైనిక్ సేవలందిస్తామన్నారు.ఈకార్యక్రమంలోహాస్టల్ వార్డెన్‌లు డా.ఎస్.షమీం భాను, జి.సూర్యరమ,నర్సు సౌజన్య, హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటాం





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 4వ తేదీన రాజమండ్రిలో జరిగిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఫంక్షన్ కు హాజరై తిరుగు ప్రయాణంలో రంగంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కాకినాడ రూరల్ గైగోలుపాడుకు చెందిన మణికంఠ, అశోక్ నగర్‌కు చెందిన చరణ్ ల కుటుంబసభ్యులను అన్నివిధాలా ఆదుకుంటామని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన బాధితుల నివాశాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబాలకు ఒక్కక్కరికి జనసేన పార్టీ తరుపున రూ.5 లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడం బాధాకరమని, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.

## సీఐ ఎస్ఐలను సన్మానించిన జెకె సిటి ట్రస్ట్ చైర్మన్, ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



**ఎటపాక, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకె సిటి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ ఎటపాక సిఐ కన్నప్పరాజుకు, ఎస్సై జి.అప్పలరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. జెకె సిటీ ట్రస్ట్ డైరీ, క్యాలెండర్లను సిఐ, ఎస్సై లకు అందజేస్తూ నూతన సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని, శాంతిభద్రతలు కాపాడే విధి నిర్వహణలో ఆటంకములు ఏర్పడకుండా అన్ని విధాలుగా తోడ్పాటు కలిగేలా ఉండాలని కోరుతూ సీఐ, ఎస్సై లను దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేకే సిటీ ట్రస్ట్ సభ్యులు రచూరి చంద్రశేఖర్, బిఎంఎస్ వైద్యులు లికిత, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామికి లక్ష తులసి పూజలు



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానం నందు సోమవారం శ్రీ స్వామి వార్కి లక్ష తులసి పూజలు మరియు శాంతి కళ్యాణం, యజ్ఞ మహోత్సవం, ఇఓ వడ్డి శ్రీనివాసరావు పర్యవేక్షణలో వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా ఉదయం 8 గంటలకు స్వస్తి వాచకం, విశ్వక్ సేన పూజ, మండపారాధన, అనంతరం స్వామి వార్కి పంచామృతాభిషేకం, అగ్నిప్రతిష్ఠాపన, మధ్యాహ్నం లక్ష తులసి పూజ, అమ్మవార్కి కుంకుమ పూజ, పూర్ణాహుతి, స్వామి వార్కి శాంతి కళ్యాణం, మహోత్సవం, ఆశీర్వచనం, స్వామి వారి ఊంజల్ సేవ, దీపాలరంకరణ సేవ, అన్నమాచార్య సంకీర్తనలు వైభవంగా నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారిని పుష్పాలతో అత్యంత వైభవంగా అలంకరణ చేశారు. అనంతరం దేవస్థానం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎపిఎన్‌జిజివో కాకినాడ టౌన్ యూనిట్ ప్రారంభం







**కాకినాడ, మేజర్ న్యూస్ :** సోమవారం కాకినాడలో జరిగిన యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా కాకినాడకు విచ్చేసిన ఎపిఎన్‌జిజివో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కె.వి.శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ కాకినాడ విచ్చేసిన సందర్భముగా, కాకినాడ ఎన్‌జిజివో హెూమ్‌కు విచ్చేసి, నూతనంగా ఏర్పాటు చేసిన కాకినాడ టౌన్ యూనిట్ ఎన్‌జిజివో కార్యాలయమును ప్రారంభించి యున్నారు మరియు ఉమ్మడి తూ.గో. జిల్లాలోని 21 యూనిట్ల ఎన్‌జిజివో అధ్యక్ష, కార్యదర్శులకు వివిధ శాఖా సంఘాల నాయకులకు తదుపరి కార్యాచరణ నిమిత్తము దిశా నిర్దేశం చేసియున్నారు. అలాగే ఉమ్మడి తూ. గో. జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ అధ్యక్షులు కామ్రేడ్ గుద్ధటి రామ్మోహన్ చేతుల మీదుగా సత్కరించియున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, పూర్వపు అధ్యక్షులు ఆచంట రమా రాయుడు, బూరిగ ఆశీర్వాదం, జిల్లా సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరేళ్ల చంద్రరావు, కుడిపూడి ప్రసాద్, పి.పాండురంగారావు, సంయుక్త కార్యదర్శులు కెవిఎన్వి ప్రసాద్ మరియు ఎం.కటేశ్వరరావు, ఎన్.వీరబాబు, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి వి.కమల మరియు స్టేట్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి, కాకినాడ టౌన్ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, కార్యదర్శి వై.రామకృష్ణ, కోశాధికారి కే.సతీష్, కార్యనిర్వాహక కార్యదర్శి వి.నరేష్, ఉపాధ్యక్షులు వి.జయలక్ష్మి, కే.శివప్రసాద్, ఆర్.పద్మలత, సంయుక్త కార్యదర్శి డి.రామ్మూర్తి, ఎం.శ్రీరాములు, కే.రమేష్ బాబు, ఎం.దుర్గాలక్ష్మి, మహిళా సంయుక్త కార్యదర్శి, బి.వెంకటలక్ష్మి మరియు కార్యవర్గ సభ్యులు, ట్రెజరీస్ ఎంప్లాయిస్ అధ్యక్షులు పాము శ్రీనివాస్, వివిధ డిపార్ట్మెంట్ సంఘాల నాయకులు హాజరైనారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్ల్యూఓలు రమేష్, శ్రీవల్లి, డివిజన్ లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీలతో ఫైనాన్స్ వ్యాపారులు మోసం

**– సబ్ కలెక్టర్‌కు బాధిత నిర్వాసితులు ఫిర్యాదు**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ గ్రామాల్లో అధిక వడ్డీలతో పోలవరం గిరిజన నిర్వాసితులను కొంతమంది ఫైనాన్స్ వ్యాపారులు మోసం చేస్తున్నారు. ఫైనాన్స్ వ్యాపారుల మోసంపై రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సబ్ కలెక్టర్‌కు సోమవారం బాధితులు ఫిర్యాదు చేశారు. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో ముంపుకు గురైన దేవిపట్నం మండలంలోని 44 గిరిజన గ్రామాల నిర్వాసితులలో కొంతమంది జీవనాధార అవసరాలు నిమిత్తం మైదాన ప్రాంతాల నుండి వచ్చే ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అప్పుగా కొంత డబ్బు తీసుకున్నామని, తమకు పోలవరం ప్రాజెక్టు పునరావాసం నష్ట పరిహారం వచ్చిన వెంటనే చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నామని తెలియజేసారు. శిరసం గోవింద్ అనే వ్యక్తి తన సొంత అవసరం నిమిత్తం రూ.లక్షా డబ్బై వేలు రామకృష్ణారెడ్డి (రాజమండ్రి) అనే ఫైనాన్స్ వ్యాపారి వద్ద తీసుకోగా దానికి చక్ర వడ్డీలు పేరుతో తన వద్ద నుండి రూ.ఐదు లక్షలు తన బ్యాంకు ఖాతా నుంచి అబద్ధపు మాటలు చెప్పి డబ్బును రామకృష్ణారెడ్డి ఖాతాకు ట్రాన్స్ఫర్ చేయించుకున్నారని నిర్వాసిత గిరిజనుడు కన్నీటి పర్యంతమయ్యాడు. తనను బెదిరించి బ్యాంక్‌కు తీసుకువెళ్లి సంతకం పెట్టించి తన బ్యాంకు ఖాతా నుంచి డబ్బును వారి ఖాతాకు ట్రాన్స్ఫర్ చేసుకున్నారని, ఇదేంటి అని అడిగితే తన దగ్గర రెండు లక్షల రూపాయలు వున్నాయని, తనకు బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు కావాలి అని చెప్పి, రూ.5 లక్షలు రాస్తున్నా అని చెప్పి సొమ్ము మొత్తం తీసుకొని, రూ.రెండు లక్షలు ఇవ్వకుండా వెళ్ళిపోయారన్నారు. కాగా తీసుకున్న రూ.1,70,000లకు లెక్కలు చూసుకుందామని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోమని బెదిరిస్తున్నారన్నారు. కాబట్టి అధికారులు ఈ విషయంపై విచారణ జరిపి, తనకు న్యాయం చేయాలని బాధితుడు శిరసం గోవింద్ కోరుతున్నారు.

ఫైనాన్స్ వ్యాపారి రామకృష్ణారెడ్డి ద్వారా దేవీపట్నం మండలం పరిధిలో పలువురు గిరిజన నిర్వాసితులు అన్యాయానికి గురయ్యారని జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకట్రాయుడు పేర్కొన్నారు. అధిక వడ్డీలు రూపంలో గిరిజనుల నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్నవారిపై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని చెప్పి వెంటనే రంపచోడవరం ఐటీడీఏ గ్రీవెన్స్‌కు తీసుకు వెళ్ళి సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అధిక వడ్డీల రూపంలో గిరిజనుల వద్ద నుండి సొమ్ము వసూళ్లు చేస్తున్నవారిపై కఠిన చర్యలు చేపడతామని బాధిత నిర్వాసితులకు హామీ ఇచ్చారు.

## చెత్త నుంచి రక్షణ కల్పించండి..

**– రైతులు వినతి**




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం పనసపాడులో చెత్త భారీ నుంచి రక్షణ కల్పించాలని రైతులు కోరుతున్నారు. సోమవారం సామర్లకోట మండల పరిషత్లో ఎంపీడీవో హిమామహేశ్వర్కి వినతిపత్రం అందించారు. చెత్త సంపద కేంద్రం పేరుతో పనసపాడు కాలవ గట్టుపై డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం మినహా, సంపద చేయలేదన్నారు. బయో మెడికల్ వ్యర్థాలతో సహా చెత్త కాలువలో నిండిపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. చెత్తను తొలగించాలని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ కొత్త తాతాజీ కోరారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి గరగలు పుట్టింటికి వెళ్ళు కార్యక్రమం

**– పాల్గొన్న భక్తులు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఉదయం 8.46 ని.లకు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారి గరగలను అమ్మవారి పుట్టిల్లు సామర్లకోట సంక్రాంతి పండుగకు వెళ్ళడం కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో వేద పండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక మండల నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి నాయకులు



**ఎటపాక, మేజర్ న్యూస్ :**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నూతన ఎస్సైగా బాధ్యతలను స్వీకరించిన జి.అప్పలరాజును ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం పుష్పగుచ్ఛం ఇచ్చి, సాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ఎటపాక మండలంలో ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ కాపాడుతూ, ప్రజాసమస్యల పట్ల స్పందిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుపరిచే దిశగా ముందుకు సాగాలని విన్నవించడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అప్పలరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజా సమస్యల పట్ల, స్పందిస్తూ ఆ యొక్క సమస్యలను తీర్చే దిశగ ముందుకు సాగుతూ ఫ్రెండ్లీ పోలీసులా ముందుకు సాగుతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఉప సర్పంచ్ తోట శశికుమార్, మండల యువజన నాయకులు ముత్తిపోయిన రాము పాల్గొనడం జరిగింది.

# ఈనెల12 నుంచి 14 వరకు సంక్రాంతి ఉత్సవ్ 2కె25 సంబరాలు

**– వివిఎస్ఎం కళాశాల వేదికగా మెగా సంబరాలకు శ్రీకారం**
**– సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాలి– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** మనసంస్కృతీ సాంప్రదాయాలను భావితరాలకు అందించి వాటిని సంరక్షించాలనే సంకల్పంతో జనవరి 12నుంచి14 వరకూ రామచంద్రపురంలోని వివిఎస్ఎం కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవ్ 2కె25 పేరుతో మెగా సంబరాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవ్ 2కె25 గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడారు. తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనదని, ఆ పండుగ ప్రత్యేకత భావితరాలకు తెలియజేయడంతోపాటు, రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సంక్రాంతి ఉత్సవ్ 2కె25 వేడుకలు భోగి మంటలతో ప్రారంభమై మహిళలకు ముగ్గుల పోటీలు, యువతీ యువకుల కొరకు సంగీతా విభావరి, పిల్లల మనసును దోచే చూడచక్కని ఆటలు, గోదావరి జిల్లాల ఆత్మీయ ఆతిథ్యాన్ని అందరికీ పరిచయం చేసేలా రకరకాల పిండి వంటలు, పిల్లలకు పతంగులు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, జబర్దస్త్ కామెడీ షోలు వంటి వినోదభరితమైన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు ముగ్గుల పోటీ ఏర్పాటు చేసి బహుమతులు అందజేస్తామన్నారు.

మూడు రోజుల పండగ సంబరాల కార్యక్రమాల పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఐక్యతతో, సుఖ సంతోషాలతో జీవించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసామన్నారు. రామచంద్రాపురం పట్టణంలోని వివిఎస్ఎం కళాశాల ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగే ఈ మహా సంక్రాంతి వేడుకల్లో మహిళలు, పిల్లలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మరుగున పడుతున్న మన సంస్కృతీ సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు వారసత్వంగా అందించే ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూటమి మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహిళలు, పిల్లల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– మీ కోసంలో ప్రజల నుంచి 19 అర్జీలు**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిచిన"పి జి ఆర్ ఎస్ – మీ కోసం" లో ప్రజల నుంచి 19 అర్జీలను స్వీకరించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ శ కేతన్ గార్గ్ తెలియచేశారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర పాలక సంస్థ పరిధిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణా, మౌలిక సదుపాయాలు కల్పించడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

## ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతూరు, మేజర్‌న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను సోమవారం విద్యాశాఖ అధికారి వివి.లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామల. సుబ్బయ్య మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలోని ఉద్యోగాలన్నీ ఆదివాసి అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూనం బాబురావు, గౌరవ అధ్యక్షులు పకీర్ దొర, ప్రధాన కార్యదర్శి రవికుమార్, మండల సభ్యులు రామకృష్ణ, రవి, శ్రీను, కన్నమ్మ, లక్ష్మి, శివాజీ, మధుబాబు, శేఖర్, రత్తయ్య, భద్రయ్య, అశోక్, వెంకన్న బాబు, సరిత తదితరులు పాల్గొన్నారు.

## గోలి శ్యామలను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళాఖాతంలో వారం రోజులపాటు 150 కిలోమీటర్లు ఈది ఘనతను సాధించిన కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన గోలి శ్యామలను సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఘనంగా సత్కరించారు. వయసుతో నిమిత్తం లేకుండా విశాఖలో మొదలుపెట్టి ఈదుకుంటూ విజయవంతంగా కాకినాడకు చేరుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. సముద్రాలను ఈదడం హాబీగా పెట్టుకున్న ఆమె ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

# విసి చేతుల మీదుగా రెనోవేటెడ్ ఈసిఈ గ్యాలరీ హాలు ప్రారంభం







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.06.01.2025 సోమవారం ఉదయం యుసిఇకె ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగం నందు నవీకరించిన (రెనోవేషన్) ఈసిఈ గ్యాలరీ హాలును ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీ కృష్ణ ప్రారంభించారు.

ఈసిఈ విభాగాధిపతి డా. బి.లీలాకుమారి అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి. మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాధ్, అతిథులుగా యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ. జి.వి.ఎస్. ఆర్.దీక్షితులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ తనకు జెఎన్‌టియుకె ఈసిఈ గ్యాలరీ హాలుతో ఉన్నటువంటి మధురస్మృతులు మరెక్కడా ఉండవన్నారు. యుసిఇకె అధ్యాపకులకు ఈ హాలుతో అవినాభావ సంబంధం ఉందని, ఈసిఈ గ్యాలరీ హాలు ఒక అద్భుతమైన కళావేదిక అని, మరలా దీనికి పూర్వ వైభవం వస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ విద్యనభ్యసిస్తే నాలుగేళ్ల తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాలలో నిలుస్తారన్నారు. తాను అధ్యాపకునిగా చేరిన తొలినాళ్లలో ఇక్కడ విద్యాపరంగాను, సాంస్కృతికపరమైన ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈసిఈ గ్యాలరీ హాలు నవీకరణకు సహకరించిన చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ ఇంజనీర్ డా.ఎన్.సుమతిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ బీటెక్‌లో ఈసిఈ విద్యార్థిగా ఇక్కడే చదువుకున్నానని, సిఎస్ఈ అధ్యాపకునిగా ఈసిఈ గ్యాలరీ హాలులో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించానన్నారు. ఇక్కడ చదువుకున్న వారు ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్ మాట్లాడుతూ ఈసిఈ గ్యాలరీ హాలుకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన 'ద ఈసిఈ ప్రిసైజ్' వాల్యూమ్ 1, ఇష్యూ 4 మ్యాగజైన్‌ను ఇన్‌ఛార్జి ఉపకు లపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ గారు ఆన్‌లైన్‌లో ఆవిష్కరించారు.

అనంతరం రిటైర్డ్ ప్రొఫెసర్‌లైన ప్రొ.మురళీధరశర్మ, ప్రొ.బి.ప్రభాకరరావు, ప్రొ.ఐ.శాంతిప్రభలను అతిథులు శాలువాతో సత్కరించి మెమెంటోలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు, డైరెక్టర్‌లు ప్రొ.ఏ.ఎం.ప్రసాద్, ప్రొ.ఎన్.బాలాజీ, ప్రొ.కె.పద్మప్రియ, మాజీ ఉపకులపతులు ప్రొ. ఎస్.శ్రీనివాసకుమార్, ప్రొ.కె.పద్మరాజు, ఈసిఈ విభాగం అధ్యాపకులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి సుభాష్ కృషి అభినందనీయం

– సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ఎంజి ఎన్‌ఆర్‌ఈజిఎస్ స్టాట్యుటరీ (చట్టబద్ధమైన) గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో అనేక గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీర్మానం చేసారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అందులో భాగంగా త్వరలో డ్రైనేజీ సదుపాయాలు కూడా ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఇటీవల గ్రామంలో రోడ్లు వేసిన విషయాన్ని గ్రామస్థులకు వివరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక మంత్రి వాసంశెట్టి శుభాష్ చొరవను అభినందించారు. పారిశుధ్యం పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలు డ్రెయినేజీలలోను పబ్లిక్ ప్రదేశాలలో వేయకుండా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామస్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంక్రాతి పండుగను అందరూ మన సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకోవాలని, కోడిపందేలు, జూదం, బహిరంగంగా మద్యం సేవించడం వంటివాటి జోలికి పోకుండా అందరూ కుటుంబసభ్యులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకుంటారని ఆకాక్షించారు. ఈ సభలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ నీలం భవాని, వార్డ్ సభ్యులు, సెక్రటరీ శ్రీనివాస్, వీఆర్వో సత్తిబాబు, సచివాలయం, రెవిన్యూ, పంచాయితీ, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ వి.ఆనంద బాబు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలపై దాడి

– 6 గురు అరెస్ట్

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ర్యాలీ గ్రామ శివారున కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు కోళ్ళు, రెండు కత్తులు, 3100 రూపాయలు నగదు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఖండవల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఒకరు మృతి మరొకరికి గాయాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి గ్రామానికి చెందిన పెదపూడి శక్తి గణేష్ కుమార్, తండ్రి: శక్తిబాబు, 25 సం. అను అతను తన స్నేహితుడు అయిన చేచేర్ల వినయ కుమార్‌తో కలసి జనవరి 6వ తేది సోమవారం ఉదయం 10.30 గంకు తణుకు నుండి ఖండవల్లి జాతీయ రహదారి వెంబడి వస్తుండగా రవలి స్పినింగ్ మిల్లు వద్ద ట్రాఫిక్ ఎడమ వైపుకు మళ్లించినట్లు, కారును ఓవర్ టేక్ చేసేసమయంలో అదుపు తప్పి రోడ్డు ప్రక్కన ఉన్న సైన్ బోర్డు ని డీకొని సదరు శక్తి గణేష్ కుమార్ అక్కడికక్కడే చనిపోయినట్లు, చేచేర్ల వినయ కుమార్ రక్త గాయాలు అయినట్లు, మృతుని తండ్రి అయిన శక్తిబాబు ఫిర్యాదు పై పెరవలి ఏఎస్ఐ కేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెరవలి తాసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్‌లో ఆరు అర్జీలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల తహసీల్దార్ వారి కార్యలయం నందు జనవరి 6వ తేది సోమవారం జరిగిన ప్రజ సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ నందు మొత్తం 6 అర్జీలు వచ్చినట్లు పెరవలి తస్సిల్దార్ డి అచ్యుతకుమారి తెలియజేశారు. ఈరోజు వచ్చిన వాటిలో 4 అర్జీలను పిజిఆర్ఎస్ పోర్టల్ నందు ఆన్లైన్ చేయడం జరిగినది అని 2 అర్జీలు ఆఫ్లైన్ ద్వార తీసుకోడం జరిగినది అని తాసిల్దార్ డి అచ్యుతకుమారి తెలియజేశారు.

### హనుమాన్ ఫిట్‌నెస్ జిమ్‌ని ప్రారంభించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం గ్రామంలో పెద్దాపురం వెళ్లే రోడ్డు లో చీకట్ల శివ, రేవూరి సురేంద్ర, గోల్ల సునీల్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఫిట్‌నెస్ జిమ్‌ని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మా అయిదు గ్రామాల యువత ఫిట్నెస్ కోసం జిమ్ కి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఈ నూతన జిమ్ ఏర్పాటు తో యువత కి సొంత ఊరి లో జిమ్ కి వెళ్ళచ్చు అని, యువత ఇప్పటి నుండి ఆరోగ్యం మీద ద్రుష్టి పెట్టాలని, ఈ మధ్య కాలం లో అత్యధిక మంది గుండెపోటు వివిధ ఆరోగ్య సమస్య ల తో బాధపడుతున్నారు అని అలాంటి వి రాకుండా ఉండాలి అంటే యువత శరీర ఆరోగ్యం మీద ద్రుష్టి పెట్టాలని అన్నారు.. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం, తామరాడ, గోనేడ, పాలెం, సోమరాయణం పేట యువత భారీగా హాజరయ్యారు.

# పీజీఆర్ఎస్‌కు 339 అర్జీలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిపరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జేడ్పీ సీఈవో వీ.వీ.వీ.ఎస్.లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కే.వి.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్‌లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం–339 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులకు నాణ్యతతో సత్వర పురస్కారం చూపలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. శాఖల వారీగా అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోట తాసిల్దార్‌గా ట్రైనీ కలెక్టర్ భావన



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం తాసిల్దారిగా ట్రైనీ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఐఏఎస్ సోమవారం తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించారు సందర్భంగా రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్‌గా జాయిన్ అయినా ట్రైని కలెక్టర్ భావన విలేకరులతో మాట్లాడుతూ ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్లో ఆరోసారి ప్రయత్నంలో ఐఏఎస్ గా ఎంపికైనట్లు చెప్పారు 2018 ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ లో 314 ర్యాంకు సాధించి ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ లో పోస్టింగ్ సాధించినట్లు చెప్పారు. అప్పటినుండి ఐఏఎస్ కావాలనే తన కలలు నెరవేర్చుకోవడానికి ఎటువంటి కోచింగ్ లేకుండానే ఆన్లైన్ ద్వారా సివిల్స్ లో 2023లో 155 ర్యాంక్ సాధించి ఐఏఎస్ గా ఎంపికైనట్లు చెప్పారు 2024 ఏప్రిల్ 19 నుంచి ఏడాది పాటు శిక్షణ పొందడానికి ఆంధ్రప్రదేశ్ క్యాడర్లో ఐఏఎస్ గా నియామకం జరిగినట్లు చెప్పారు దీనిలో 2024 ఏప్రిల్ 19 నుంచి ట్రైనీ కలెక్టర్గా వివిధ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహించినట్లు చెప్పారు తొలత మంగళగిరిలో ఏపీ హెచ్ఆర్డీఏలో శిక్షణ పొందగా అనంతరం ఆయా జిల్లా కలెక్టర్ స్థాయిలో వివిధ సెక్షన్ లో శిక్షణ పూర్తి చేసినట్లు చెప్పారు విజయవాడ వరదల సమయంలో విధులు నిర్వహించినట్లు చెప్పారు ఇటీవల గొల్లప్రోలు మండలంలో ఎంపీడీవో గా రెండు వారాలపాటు శిక్షణ పొందినట్లు చెప్పారు అనంతరం సామర్లకోట తాసిల్దారుగా నెలరోజులపాటు శిక్షణ పొందడానికి సామర్లకోటలో జాయిన్ అయినట్లు చెప్పారు బీటెక్ ఈసీ విభాగంలో ఇంజనీరింగ్ అభ్యసించిన ట్రైనీ కలెక్టర్ భావన రైల్వేలో ఉద్యోగ బాధ్యత నిర్వహించి అప్పటినుండి ఐఏఎస్ కావాలని కలం నెరవేర్చుకోవడానికి కోచింగ్ లేకుండానే ఐఏఎస్ గా ఎంపికైనట్లు చెప్పారు మున్సిపల్ కమిషనర్ స్థాయి రెవిన్యూ డివిజనల్ స్థాయి విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ట్రైనింగ్ కలెక్టర్ శిక్షణ పూర్తవుతుంది తెలిపారు సివిల్స్ కోసం ప్రయత్నించే యువత ఎప్పుడు వెనుకడుగు వేయకుండా తమ లక్ష్యసాధన కోసం కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించగలమని ఈ సందర్భంగా యువతకు తన సందేశాన్ని ఇచ్చారు తొలిత రెవిన్యూ విభాగంలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలను తాసిల్దార్ కె మురళీకృష్ణ రెడ్డి విఆర్ఓ ద్వారా వివరాలు సేకరించి తెలుసుకున్నారు ఈ నెలరోజుల పాటు జరిగే సెక్షన్లో భూ సర్వే రెవిన్యూ సదస్సులు తదితరు కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందుతానని సందర్భంగా ట్రైన్ కలెక్టర్ భావన తెలిపారు.

## వీరవరంలో మినీ గోకులం షెడ్డు ప్రారంభించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్



కిర్లంపూడి, మేజర్ న్యూస్ : టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టింది. మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టింది అని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. కిర్లంపూడి మండలం వీరవరంలో మినీ గోకులం షెడ్డు ప్రారంభించిన నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించింది అని అన్నారు. మినీ గోకులం షెడ్లు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చేసిఉపాధి హామీ పథకం కింద రాయితీ ఇస్తుందనిచిన్న సన్నకారురైతులనుపశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతుందని జ్యోతుల నవీన్ తెలియజేశారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అని అన్నారు. గోకులం పథకం కింద షెడ్లనిర్మాణానికి పశువుల పెంపకందార్లకు 90శాతం, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకందార్లకు 70 శాతం చొప్పున రాయితీలు కల్పిస్తారు. ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న చిన్న, సన్నకారు రైతులు అర్హులు. సంబంధిత దరఖాస్తులు రైతు సేవాకేంద్రం, మండల వ్యవసాయ కార్యాలయం, పశువైద్యశాలలో అందుబాటులో ఉంటాయి. దరఖాస్తుతో పాటు జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, షెడ్లనిర్మాణం చేపట్టే భూమి రిజిస్ట్రేషన్ ధృవపత్రం, బ్యాంకు పాసు పుస్తకం ఉండాలి. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎక్కువ గోకులం షెడ్లు తెచ్చే విధంగా చర్యలు చేపట్టారని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఎంపీడీవో హరికృష్ణ, వీరం రెడ్డి కాశిబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, ఆడప భరత్ బాబు, నీలం శ్రీను, తూము కుమార్, అనుకూల శ్రీకాంత్, బోదిరెడ్ల సుబ్బారావు, గోడె బాల, జ్యోతుల రాంబాబు, బొజ్జపు శ్రీను, గొల్లపల్లి సూరిబాబు, సర్పంచ్ బొజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 7,8,10 తేదిలలో ప్రజాభిప్రాయ సేకరణ - ఎపిఇపిడిసిఎల్ డిఇఇ ప్రభాకర్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పెద్దాపురం ఎపిఇపిడిసిఎల్ పరిధిలో గల సామర్లకోట కార్యాలయం నందు ఈ నెల 7,8,9 తేదిలలో హైబ్రిడ్ విధానంలో మూడు రోజుల పాటు బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని

ఈ ధరలపై సందేహాలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వినియోగదారు లెవరైనా పాల్గొనవచ్చని డిఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తారని, ఈ మేరకు రిజిస్ట్రేషన్ స్థానిక విద్యుత్ ఆపరేషన్ కార్యాలయం సంప్రదించి, విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డిఇ తెలిపారు.

## మంత్రి సుభాష్‌కు వినతి పత్రం ఇచ్చిన సచివాలయ ఏఎన్ఎంలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** సచివాలయ ఏఎన్ఎంలు సోమవారం రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్‌కు వినతి పత్రం అందించారు. సుమారు మేము 82 యాప్‌ల వరకు ఆన్లైన్ వర్క్ చేస్తూ, అదే కాకుండా ప్రభుత్వానికి సంబంధించిన వివిధ సర్వేలను అధికారుల ఆదేశాల మేరకు పూర్తి చేస్తున్నామని, చంటి పిల్లలకు, చంటి బిడ్డ తల్లులకు వ్యాక్సినేషన్, అన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్నామని, మమ్ములను మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో కలపాలని, ఎక్కడ వర్క్ చేసినా పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


### జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, సోమవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 49 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

### ఆగని ఇసుక దందా, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పరస్పర విమర్శలు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండలంలోని ఇసుక దుమారం ఇరుపార్టీల మధ్య తీవ్ర దుమారాన్ని లేపుతున్నప్పటికీ అక్రమదారులు అవేమి మాకు పట్టవు అన్నట్లు వ్యవరిస్తుండడం కొసమెరుపు. మండల పరిధిలో ఊబలంక రాంప్ నందు అక్రమ ఇసుక రవాణా నిరంతరాయంగా జరుపుతుండడం విశేషం. ఇంత జరుగుతున్న అధికార ప్రతిపక్ష నేతలు ఈ రాంప్ నందు కుమ్మక్కై వాటా పంచుకోవడంవల్లే ఇరుపార్టీల మధ్య విమర్శలు ఇసుక తుపాన్‌లా జరుగుతున్నప్పటికీ ఈ రాంప్ నందు రేయింబగళ్లు జరుపుతున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళ మార్కెట్ లారీలకు అధిక ధరకు అమ్మెయడం దాని ద్వారా కాసులు భారీగా ఆర్జించడం, ఈ సొమ్మును అధికార, ప్రతిపక్ష నాయకులతోపాటు అధికార యంత్రాంగానికి ముట్ట చెబుతున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇక్కడ ఆర్ఎస్ఆర్ ఇన్ఫ్రా వర్క్స్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్ వారి నిర్వహణలో ఉంది.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
మంగళవారం,
7 జనవరి 2025


## ఎక్సైజ్ దాడులలో 600 లీ.బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురంఎక్సైజ్‌సిఐ కె.వి.వి.డి.అర్జున రావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని సోమవారం పెద్దాపురం మండలంలోని వాలుతి మ్మాపురం క్వారీ ఏరియాలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛ ప్రతీ ఒక్కరి బాధ్యత - ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమానికి అధికార యంత్రాంగం ఎప్పుడు అండగా ఉంటుందని, పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి అన్నారు. పెద్దాపురం ప్రెస్‌క్లబ్ (ప్రింట్ మీడియా) ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పత్రికా స్వేచ్ఛను కాపాడవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలోని పాత్రికేయులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డిటి భానుకుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.రాంబాబు, వినాయక్, ప్రెస్‌క్లబ్ నాయకులు ఈశ్వరరావు, పచ్చిపాల ప్రసాదరావు, పాశిల ప్రసాద్, రాయవరపు వీరబాబు, ఎన్.శ్రీరామ్, బుజ్జిబాబు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, పలు శాఖల అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్లకు స్మశానం ఎక్కడ..?
# అని ప్రశ్నిస్తే మోజేష్ బాబుకి నోటీసు జారీ

**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట మండలం పనసపాడు గ్రామం పంచాయతీ రెవెన్యూ 233 స నెం బండి బాట రోడ్డు మార్గాన్ని కబ్జా చేశారని కాకినాడ కలెక్టర్ జెసి రాహుల్ మీనని కలిసి రాయుడు మోజెస్ బాబు చేసిన ప్రజా సమస్యల పరిష్కార ఫిర్యాదులపై ఎంక్వయిరీ చేస్తే కాపీలు ఇవ్వాలని పనసపాడు అచ్చంపేట పంచాయతీల్లో జరిగే అవినీతి అక్రమాలపై ఎంక్వయిరీ కి రావాలని అడగగా పొంతన లేని సమాధానాలు చెబుతూ బండి బాట మార్గాన్ని ఏడిబి రోడ్డు లోకి కొంత స్థలాన్ని తీసుకొని ఇచ్చిన నష్టపరిహారాన్ని అచ్చంపేట సెక్రెటరీ దొంగ అకౌంట్ కి మళ్లించిన ఆర్డిఓ వైయస్సార్ పార్టీ అగ్రవర్ణ కుల అహంకార వీరం రెడ్డి చిన్నబాబు సర్పంచ్ కి వత్తాసు పలుకుతూ నిరుపేద ప్రజలు కట్టిన పన్నులు టాక్సు అధికారులు జీతాలుగా తీసుకుంటూ ఏ సి రూముల్లో బొజ్జోని ప్రశ్నించిన బీసీ నాయకులకు ఆర్టిఐ సభ్యులకు గ్రామస్తులు కట్టుకున్న క్రిస్టియన్ చర్చికి శెట్టిబలిజ సేవా సంఘం ఆఫీస్ కి నోటీసులు అంటిస్తున్నట్టుగా చెప్పకుండా వీఆర్వో సెక్రటరీ ఎన్ ముసలయ్య ని ఫోన్లో అడగ్గా కాకినాడ డిఆర్ఓ మల్లికార్జునరావు సామర్లకోట ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి అంటించమన్నారని నోటీసులు మాకు కాదని కోట్లు విలువ చేసే రోడ్డు మార్గాన్ని కబ్జా చేసిన అచ్చంపేట ప్రెసిడెంట్ కి టిడిపి పార్టీ పెద్దాపురం



నియోజవర్గం నిమ్మకాయల చిన్న రాజప్ప కి నోటీసులు ఇస్తే బాగుంటుంది అక్రమార్కుల దగ్గర ముడుపులు అందుకుని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతు చంపడానికి ప్రయత్నిస్తున్నారని దీనిపై విచారణ జరపాలని పలు పేపర్లో న్యూస్ ఛానల్ లో అవినీతి పై పలు కథనాలు వచ్చాయని ఏపీ సీఎం చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ చాలా ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ ఆఫీస్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, భూ రీసర్వే సదస్సులు, రెవెన్యూ భూ సమస్యలు ద్వారా ఒక్క సమస్యనైనా పరిష్కరించలేకపోయారని మహా కూటమి ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప నిరుపేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు

కలెక్టర్‌కి ఫిర్యాదులు చేసిన గ్రామంలో రెవెన్యూ భూ సమస్యల గ్రామ సభలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉంది ఎమ్మార్వో పంచాయతీ సీఐ ప్రభుత్వ అధికారులు భూ సభల ద్వారా సమస్యలు పరిష్కరించక ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ క్రిస్టియన్ పలు అక్రమ కేసులకు దాడులకు చావడానికి రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ వాళ్లే కారణమని టిడిపి పార్టీ వాళ్లు నెగ్గకు ముందు తెగ ప్రసారం చేశారు అంటే అధికారులు మహాకూటమి పార్టీ వాళ్లు కూడా మతిస్థిమితం లేని మానసిక రోగులు అంటారా పనసపాడులో కోట్లు విలువచేసే ఎకరం 11సెంట్లు 233 స నెం రోడ్డు మార్గాన్ని కబ్జా చేసిన అక్రమ కట్టడాలకు, నోటీసులు ఇచ్చి తొలగించి ఏ డి బి రోడ్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద నుంచి మార్గం ఏర్పాటు చేయాలి దీనివల్ల పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు పక్కనే హిందూ గుడులు చర్చిలు స్కూలు పిల్లలకు వాహన సాధకులకు ట్రాఫిక్ తగ్గి యాక్సిడెంట్లు తగ్గుముఖం పడతాయి పెద్దాపురం నియోజవర్గం ఎమ్మెల్యే కాంటె స్టెంట్ క్యాండిడేట్ రాయుడు మోజేష్ బాబు కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## జీవో 91ని రద్దు చేయాలి

**- మాలసంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** ఎస్సి కులాల సోషల్ అడిట్ అంటూ రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన జీవో 91ని రద్దు చేయాలని మాలసంఘాల జేఏసీ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ సోమవారం కొవ్వూరు ఆర్డీవో రాణి సుష్మిత కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రావు ప్రకాష్ మాట్లాడుతూ యస్సి వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలకు లేదని అన్నారు.ఆర్టికల్ 339ప్రకారం రాజ్యాంగబద్ధమైన యస్సి కమిషన్ ఉందని వేరే కమిషన్ వేసే అధికారం రాష్ట్రాలకు లేదని పేర్కొన్నారు. రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ రద్దు చెయ్యాలని కోరారు. యస్సి వర్గీకరణ చేస్తే రాష్ట్రప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మసా ఆనంద్, కొయ్య వెంకట్రావు,కోటే హరీష్, కన్నెం మురళి, యం.బంగారు రాజు, బొంతా రవి కుమార్, వై.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు పట్టణానికి చెందిన మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన సోమ వారం చోటు చేసుకుంది. పట్టణ సిఐ పి.విశ్వం అందిం చిన వివరాలు ప్రకారం కొవ్వూరు 8వ వార్డు బాలదారి వారి వీధిలో నివాసం ఉంటున్న కాకి పద్మావతి( 42 ) తను ఉంటున్న మేడ పైన గదిలో ఉరిపోసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతికి గల కారణాలు తెలియ రాలేదని మృతురాలి తమ్ముడు జగదీష్ ఇచ్చిన ఫిర్యాదు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వహాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు.

**మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి కుటుంబాన్ని పరామర్శించిన కొవ్వూరు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అత్త భావన బోడెమ్మ ఇటీవల కాలంలో మరణించారు. సోమవారం భావన రత్నకుమారి కుటుంబాన్ని కొవ్వూరు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మేడూరి వీర్రాజు మాట్లాడుతూ బోడమ్మ మరణం ఎంతో బాధాకరమని, మా సంఘం తరఫున వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. భావన బోడెమ్మ ఉపాధ్యాయులుగా ఎన్నో సేవలు చేసి, కొవ్వూరులో ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దారని ఆమె మరణం ఎంతో తీరంలోటని అన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షుడు మేడూరి వీర్రాజు, గౌరవ సలహాదారులు బొండపల్లి నరసింహారావు, గౌరవ అధ్యక్షులు కోడూరి రాము, కొవ్వూరు పట్టణ ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గొల్లజాబు సత్తిబాబు, మరియు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నెల్లిమెట్ల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లబ్బర్తి పంచాయతీ నెల్లిమెట్ల గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. సోమవారంయువజన ఉత్సవాలు పురస్కరించుకొని యువక్రాంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ గ్రామ పెద్దలు రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. యువక్రాంతి ఉత్సవ సమితి సభ్యులు తాము సూరిబాబు,చిల్లా శ్రీనివాస్, బోరగా రామకృష్ణ, కాకర నాని,కొనకం భీమరాజు, ఈరే రవికుమార్, ఈక శ్రీను. ఈక గాంధీ, ఈకా ఆదినారాయణ, చిన్న నాగరాజు, గుమ్మడి వెంకట రమణ, నైని రమేష్, మొరం మల్లిదొర తదితరులు వున్నారు.

## రీ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- ర్యాలీని ప్రారంభించిన తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం మండలంలోని కట్టమూరు గ్రామంలో రీ సర్వే విశిష్టతను వివరిస్తూ ప్రజా చైతన్య ప్రత్యేక ర్యాలీని తహశీల్దార్ వెంకటలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వెంకటలక్ష్మీ మాట్లాడుతూ కట్టమూరులో రీ సర్వేను ప్రారంభించడం జరిగిందని, దీనికి సంబంధించి మంగళవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, కూటమి నాయకులు, వీఆర్వోలు ప్రసాద్, విలేజ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో అర్జీలు పరిష్కారం కోసం
## మండల, డివిజన్ పరిధిలో పిజిఆర్ఎస్ ఏర్పాటు.. స్వీకరించిన 47 అర్జీలు

**- తొలిసారిగా నల్లజర్ల మండలం పిజిఆర్ఎస్‌కు హాజరు కావడం జరిగింది - కలెక్టరు ప్రశాంతి**



**నల్లజర్ల, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కారం కోసం మండల కేంద్రంలో ఉన్న అధికారులకి అర్జీలను అందచేయాలని, వాటికీ జవాబుదారీతనం కలిగి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం స్థానిక నల్లజర్ల ఎంపిడివో కార్యాలయంలో పీజీఆర్ఎస్ కు కలెక్టర్ హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్‌కి ఎక్కువ మంది రావడం, మండల స్థాయిలో పరిష్కారం లభించే వాటి మీద రాజమహేంద్రవరం రావడం జరుగుతోందని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులకు ప్రజలు తహసిల్దార్ లేదా ఎంపిడివో కార్యాలయాలకు వొచ్చి అర్జీలను అందించాల్సి ఉంటుందన్నారు. మండలస్థాయి అధికారులు అందరూ ఒక్క చోట ప్రజలకి అందుబాటులో ఉండి అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి ఉందన్నారు. ఈరోజు మొత్తం 47 అర్జీలను స్వీకరించడం జరిగిందనీ తెలిపారు. వాటిలో రెవిన్యూ 24 ,సర్వే & ల్యాండ్ రికార్డ్స్ 7 , జాతీయ రహదారులు ఒకటీ , ఆర్ అండ్ బి 2 , సాంఘిక సంక్షేమం ఒకటి, పంచాయత్ రాజ్ 9 , పోలీసు 2 , నీటిపారుదల ఒకటి చొప్పున అర్జీలను స్వీకరించడం జరిగింది .

## నన్నయలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవం

**- బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు**



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 5 6 తేదీలలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు అన్నారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవం బ్రోచర్ ను ఉపకులపతి ఆచార్య వై శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఒక భాగంగా ఉన్నాయని వాటి పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. గిరిజన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు జాతీయ స్థాయిలో గిరిజన సాంస్కృతిక మహోత్సవం ను జయప్రదం చేయాలని పెర్కొన్నారు. ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కరంసి అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడవత్ విష్ణునాయక్ నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. విజయనిర్మల, మాజీ టీఎస్ఎఫ్ నాయకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ వరహాలదొర , అధ్యాపకులు రంజిత్ నాయక్ , సేలం హనుమంతు, విశ్వవిద్యాలయ టీఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారతయే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న సచివాలయం లో రోటరీ క్లబ్ ఐకాన్ రాజమహేంద్రవరం వారి సహకారంతో మహిళలకు టైలరింగ్ పై ఉచిత శిక్షణ అందించి కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధిలో మహిళ పాత్ర గణనీయమైనదని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా రుణాలను అందించి మహిళలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని కోరారు. రోటరీ క్లబ్ ఐకాన్ రాజమహేంద్రవరం వారి సహకారంతో కొవ్వూరు పట్టణంలో పేద కుటుంబాలలోని మహిళలకు టైలరింగ్ పై శిక్షణ కల్పించి ఉచితంగా హైడ్రాలిక్ కుట్టుమిషన్ను అందించడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో మహిళా స్వయం ఉపాధిలో భాగంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్వి సభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాయన రామకృష్ణ, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ, జనసేన కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే టీవీ. రామారావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు, కొవ్వూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు దేగల సునీత, రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పిజిఆర్ఎస్‌లో ప్రజల నుంచి 120 అర్జీలు స్వీకరణ

**- అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి**
**- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు**
**- జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో ప్రజల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు డిఆర్వో టి.శ్రీరామమూర్తి తో కలిసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

## అలరించిన సుందరకాండ హరికథ



అనపర్తి, మేజర్ న్యూస్ : శ్రీ శారదా సంగీత కళా సమితి వారి త్యాగరాజ ఆరాధన ఉత్సవాలల్లో భాగంగా సోమవారం రోజున సుందరకాండ హరికథ అందరినీ ఆకట్టుకుంది. కీ.శే. మారెళ్ళ పురుషోత్తమ శర్మ, సీతామహాలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు మారెళ్ళ గంగరాజుశర్మ (ఆడిటర్) సౌజన్యంతో ఏర్పాటు చేసిన హరికథా కార్యక్రమంలో సుందరకాండ అంశంగా ప్రముఖ హరికథకులు హరికథా చూడామణి, వాచస్పతి డా. యం.వి.సింహాచల శాస్త్రి హరికథా గానంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. శాస్త్రి సుందరకాండ ఘట్టాలను కడు రమ్యంగా కమనీయమైన హరికథతో వివరించి, ప్రేక్షకులకు సుందరంగా సాక్షాత్కరింప చేసారు. శాస్త్రి వయోలిన్ పై పాలపర్తి నాగేశ్వరరావు మృదంగంపై అనిల్ కుమార్ చక్కని సహకారం అందించారు. చిర్ల సతీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమానంతరం కీ.శే. కర్రి వీర సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి పద్మావతి వితరణతో విచ్చేసిన అందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, సమితి సభ్యులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ ఫణి కుమార్, సత్తి రామారెడ్డి గారు , తాడి శ్రీనివాసరెడ్డి ,కొవ్వూరి వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, వెంకట మునీశ్వర్ రెడ్డి, పాలి ఆంజనేయులు పాల్గొన్నారు.

## దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడంపై హర్షం

**- ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకులు సలాది**






**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో స్థానిక కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పంతం నానాజీ ఆశీస్సులు, యువతకు చేయూతని అందించ డంలో ముందు ఉండి నడిపిస్తున్న ఎమ్మెల్యే నానాజీకి, తూము చక్రధర్, ప్రముఖ న్యాయవాది జనసేన సీనియర్ నాయకులు సలాది శ్రీనివాస్ బాబుకు ఆర్.ఆర్.నగర్, ఎన్ఎఫ్‌సిఎల్ మెయిన్‌రోడ్డు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

**" ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీ కోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో త్వరిత తిన పరిష్కరించాలి**

**- ఆర్డీవో కృష్ణ నాయక్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 14 అర్జీలను స్వీకరిం చడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరి ంచి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచిం చారు.